ఆంగ్ల భాషతో విద్యార్థుల వికాసం

విద్యార్థులకు స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని కంకర బోర్డు ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్స్(ఎల్టా) ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. ఈసందర్భంగా ఎల్టా జిల్లా అధ్యక్షుడు తడకమల్ల బ్రహ్మం మాట్లాడుతూ.. విద్యార్థులు జనక నందిని, జగన్ జోగేశ్వర్ జిల్లాస్థాయికి ఎంపికయ్యారన్నారు. వీరు ఫిబ్రవరి 13న పట్టణంలోని జరిగే జిల్లాస్థాయి పోటీలకు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం సోమయ్య, కన్వీనర్ సంజీవ, కోకన్వీనర్ మోహన్, సభ్యులు కవిత, నరేందర్, సుజాత, ఉప్పలయ్య, భాగ్యమ్మ, రవి పాల్గొన్నారు.

గూడూరు: ఇంగ్లిష్ భాష ద్వారానే విద్యార్థుల వికాసం బయటపడుతుందని ఎంఎస్ఓ చీర భిక్షపతి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో సోమవారం ఇంగ్లిషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్స్ (ఎల్టా) ఆధ్వర్యంలో మండలస్థాయి స్పెల్ విజార్డ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందించారు. స్పెల్లింగ్ టెస్టులో ప్రథమ విజేతగా బాలుర హైస్కూల్‌కు చెందిన 9 వ తరగతి విద్యార్థి ధారావత్ విజేందర్, డ్రామా టెస్ట్‌లో అయోధ్యపురం జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన జి.నవ్యశ్రీ, ఝాన్సీ, స్పందన, అనిల్, చరణ్‌తేజ్ గెలుపొందారు. కార్యక్రమంలో ఎల్టా మండల కన్వీనర్ సాంబయ్య, కోకన్వీనర్ సీహెచ్ అనిత, ఉపాధ్యాయులు శరత్‌బాబు, భిక్షపతి, శ్రీలత, శ్రీనివాస్, న్యాయనిర్ణేతలుగా సునిత, హరిశంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


మహబూబాబాద్ అర్బన్: విజేతలకు సర్టిఫికెట్లను అందిస్తున్న నిర్వాహకులు


గూడూరు: బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

నెల్లికుదురు: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్పెల్ విజార్డ్, డ్రామా పోటీల్లో ఆలేరు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి వెన్నెల, కేజీబీవీ విద్యార్థి జ్యోత్స్న ప్రథమ స్థాయిలో నిలువగా, డ్రామ పోటీల్లో ఆలేరు జెడ్పీహెచ్ఎస్, మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. కార్యక్రమంలో ఈఎల్‌టీ మండల కన్వీనర్ మోహన్‌బాంబు, కోకన్వీనర్ మధు పాల్గొన్నారు.

నైపుణ్యాలు పెంచుకోవాలి

బయ్యారం: విద్యార్థులు అన్నిభాషల్లో నైపుణ్యాలను పెంచుకోవాలని విద్యాశాఖ మండల నోడల్ అధికారి దేవేంద్రాచారి అన్నారు. బయ్యారం బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం స్పెల్ విజార్డ్, డ్రామా పోటీల్లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను, వీరన్న, సాధ్వీమణి, స్వప్న పాల్గొన్నారు.

దంతాలపల్లి: విద్యార్థులు చిన్నతనం నుంచే ఆంగ్ల భాషపై పట్టు సాధించినట్లతే భవిష్యత్ బాగుంటుందని నోడల్ అధికారి శ్రీదేవి అన్నారు. మండలకేంద్రంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో స్పెల్ విజార్డ్ డ్రామా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వేణుమాధవరెడ్డి, కన్వీనర్ సురేందర్‌గుప్త, ఆంగ్ల ఉపాధ్యాయులు సంజయ్‌కుమార్, వెంకన్న, గణేష్, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.


బయ్యారం: బహుమతి అందజేస్తున్న నోడల్ ఆఫీసర్


కురవి: బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

కురవి: ఆంగ్ల భాషలో మండలస్థాయిలో స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలను సీరోలు మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో సోమవారం నిర్వహించారు. ఇందులో జెడ్పీ హైస్కూల్ సీరోలు, కాంపల్లి, చింతపల్లి, కొత్తూరు(సీ), సీరోలు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. కొత్తూరు(సీ) స్కూల్ విద్యార్థి ఎం.జయశ్రీ ప్రథమ స్థానం, ద్వితీయ స్థానంలో కాంపల్లి విద్యార్థి సీహెచ్ వేదాక్షరి, తృతీయ స్థానంలో బి.సంజన సీరోలు విద్యార్థిని నిలిచారు. డ్రామా ఈవెంట్‌లో కాంపల్లి హైస్కూల్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానంలో సీరోలు హైస్కూల్ విద్యార్థులు నిలిచారు. స్ట్రీమ్ టులో సీరోలు ఏకలవ్య రెసిడెన్షియల్ విద్యార్థిని జాహ్నవి విజయం సాధించింది. కార్యక్రమంలో సీరోలు మండల ఎల్టా కన్వీనర్ వి.భాస్కరరావు, కోకన్వీనర్ చైతన్య, బి.బంగారి, సోమనాథ రాజు, రవి పాల్గొన్నారు.

గ్రామ కార్యదర్శిపై విచారణ

మరిపెడ రూరల్: మరిపెడ మండలం వెంకట్యతండా గ్రామ పంచాయతీ కార్యదర్శిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో స్థానిక ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం విచారణ చేపట్టారు. గ్రామంలోని 2021 డిసెంబర్ నుంచి ఇంటి పన్నులు వసూలు చేసిన కార్యదర్శి ప్రభుత్వ ఖజానాలో జమ చేయలేదని, విధులకు హాజరు కావడం లేదని, కనీసం సర్పంచ్ ఫోన్ లిఫ్ కూడా చేయడం లేదని పలు అంశాలను సర్పంచ్ గుగులోతు సూరనాయక్ ఆరోపించాడు. ఈక్రమంలో విచారణ చేపట్టిన ఎంపీఓ కార్యదర్శి, సర్పంచ్ వద్ద రాతపూర్వకంగా వాగ్మూలం తీసుకున్నాడు. వాంగ్మూలాన్ని పైఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఎంపీఓ పేర్కొన్నాడు.

యూటీఎఫ్ కమిటీ ఎన్నిక


జనార్దన్, అధ్యక్షుడు

మరిపెడ రూరల్: టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి నామ వెంకటేశ్వర్లు, సంఘం జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి తెలిపారు. మండల అధ్యక్షుడిగా గుగులోతు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా చెరుకుపల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా ఆలేటి ప్రగతి, గుగులోతు మంగునాయక్, కోశాధికారి తల్లాడ శ్యామ్, కార్యదర్శులుగా పి.శ్రీనివాసరావు, ఆలువాల ఐలయ్య, కొమ్మనబోయిన వెంకన్న, సారయ్య, మంగీలాల్, ఇస్రత్ బేగం, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఆళ్ల మురళీకృష్ణ, సభ్యులుగా రవి, నర్సింహారావు, మహిళా సాంస్కృతిక కన్వీనర్‌గా జ్యోతిలను ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు తెలిపారు. జిల్లా డెలిగేట్లుగా జనార్ధనాచారి, వెంకన్న, రాజు, ప్రసాదరావులను నియమించినట్లు తెలిపారు.

క్లుప్తంగా

చికిత్స పొందుతున్న యువకుడి మృతి


అనిల్ (ఫైల్)

కురవి: రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్సపొందుతూ యువకుడు మృతి చెందినట్లు కురవి ఎస్సై బి.గోపి సోమవారం తెలిపాడు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కురవి శివారులోని తులిస్యా తండా జీపీకి చెందిన బానోత్ అనిల్(26) అనే యువకుడు ఆదివారం రాత్రి మహబూబాబాద్ నుంచి ద్విచక్రవాహనంపై కురవికి వస్తున్నాడు. ఈక్రమంలో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న సైన్‌బోర్డును ఢీకొట్టినట్లు తెలిపాడు. దీంతో అనిల్ చేయి తెగి పడిపోగా, కాళ్లు విరగిపోయాయి. తీవ్రగాయాలైన అనిల్‌ను 108లో మహబూబాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో వరంగల్‌కు తరలించారు. వరంగల్‌లో చికిత్సపొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై వివరించాడు. మృతుడు అనిల్ పెద్దనాన్న మాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

టిప్పర్ ఢీకొని ఉద్యోగికి తీవ్రగాయాలు

గూడూరు: ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తిని వెనకాల వచ్చిన టిప్పర్ ఢీకొని తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని బొల్లెపల్లి శివారు ఎస్సీ కాలనీ సమీపంలో సోమవారం జరిగింది. వివరాల ప్రకారం గూడూరు యూనియన్ బ్యాంకులో క్యాషియర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కేసముద్రం మండలానికి చెందిన బానోతు రవి సాయంత్రం తన ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తున్నాడు. బొల్లెపల్లి శివారు ఎస్సీ కాలనీ సమీపంలోకి చేరుకోగా, వెనకాల వస్తున్న టిప్పర్ డ్రైవర్ మద్యం మత్తులో ఉండి, అజాగ్రత్తతో రవి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టి ఆపకుండా వెళ్లాడు. వెంటనే కిందపడిన రవి కాలు, చేయి విరగ్గా, తలకు తీవ్రగాయమై రక్తస్రావమైంది. గుర్తించిన గ్రామస్తులు వెంటనే చేరుకొని రవిని గూడూరు సీహెచ్‌సీకి తరలించి ప్రథమ చికిత్స అందించారు. ఢీకొట్టిన టిప్పర్ సమాచారం తెల్సుకున్న బాధితుడి మిత్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు టిప్పర్‌ను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

మంత్రికి వినతి



బయ్యారం: మండలంలోని గంధంపల్లిలోని రామాలయం అభివృద్ధికి దేవాదాయశాఖ నుంచి నిధులు మంజూరు చేయాలని హైదరాబాద్‌లో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంత్రి కొండా సురేఖను కలిసి వినతిపత్రంను అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌నాయక్, సొసైటీ డైరెక్టర్ శ్రీను పాల్గొన్నారు.

జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక



కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌కు చెందిన గద్దల వరుణ్‌తేజ్, గుగులోతు ఐశ్వర్య అనే విద్యార్థులు జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ సోమవారం తెలిపాడు. ఇటీవల నాగార్జునసాగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో పాఠశాల నుంచి పాల్గొని ప్రతిభ కనబర్చారు. మధ్యప్రదేశ్‌లో ఈనెల 31న జరిగే 36వ జూనియర్, పాస్ట్‌ఫైవ్ పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపాడు. విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, నవీన్‌కుమార్, పీఈటీ లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ఆహ్వానం



మహబూబాబాద్ రూరల్: వరంగల్ పట్టణంలోని కరీమాబాద్ ప్రాంతంలో నెలకొని ఉన్న దర్గా హాజరత్ సయ్యద్ మషూక్ ఏ రబ్బానీ ఉర్సు ఉత్సవాలు ఫిబ్రవరి 2, 3 తేదీల్లో జరుగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. సోమవారం ఉత్సవ ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే మురళీనాయకు అందజేశారు. కార్యక్రమంలో అబ్దుల్ రహమాన్ ఖాద్రి, ఆసీఫ్, ముక్తార్ పాషాఖాద్రి, ఫయాజ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని ఎటిగడ్డ తండా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన గంగారం మండలంలోని మడగుడ గ్రామానికి చెందిన దనసరి వెంకటయ్య, సమ్మక్క కుమారుడు అర్జున్ (21) సోమవారం రాత్రి మృతిచెందాడని టౌన్ పోలీసులు తెలిపారు.

ఏ సమస్యలు ఉన్నా నా దృష్టికి తేవాలి

● ఎమ్మెల్యే యశస్విని రెడ్డి


పెద్దవంగర: వడ్డెకొత్తపల్లిలో జీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పెద్దవంగర: ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, నేరుగా కలిసి విన్నవిస్తే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి పర్యటించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన జీపీ కార్యాలయాన్ని స్థానిక సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావుతో కలిసి ప్రారంభించారు. అలాగే కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసగించారు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని వాటిని అభివృద్ధి చేసుకునే బాధ్యత మన అందరిపై ఉందని చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలు ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వరి, తహసీల్దార్ మహేందర్, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు జాటోతు నెహ్రూ నాయక్, శ్యామ్, సీతారాం నాయక్, బండారు వెంకన్న, ముత్యాల పూర్ణచందర్ పాల్గొన్నారు.

అశ్చర్యపోయేలా అభివృద్ధి చేస్తా..

తొర్రూరు: అశ్చర్యపోయేలా పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 50 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చిన్న అంజయ్య, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, తహసీల్దార్ వినోద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ సరస్వతి పాల్గొన్నారు.

కార్మికులను ఆదుకోవాలి

మహబూబాబాద్ రూరల్: టెంట్ హౌజ్ కార్మికుల సంక్షేమ భవనానికి స్థలం కేటాయించాలని పట్టణ టెంట్ హౌజ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల సారయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. పట్టణ టెంట్ హౌస్ అసోసియేషన్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ.. టెంట్ హౌజ్ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ఇక్బాల్, సుధాకర్, నర్సింగరావు, వెంకట్, కోటి, అనిల్, శ్రీకాంత్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

కేసముద్రం: మండల కేంద్రంలోని బ్రహ్మంగారితండా ప్రాథమిక పాఠశాలలో హంగర్ రిలీఫ్ ప్రోగ్రాంలో భాగంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రుద్ర శ్రీకాంత్ సహకారంతో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్లు, ప్రేమ్‌కుమార్, పరాంకుశం శ్రీహరి, జవహర్‌లాల్ పాల్గొన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే బాధిత రైతుల ధర్నా


ఆందోళన చేస్తున్న బాధిత రైతులు

మహబూబాబాద్: జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ హైవేతో నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని మాజీ జెడ్పీటీసీ మూలగుండ్ల వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం హైవే బాధిత రైతులు కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. ఇతర జిల్లాలో ఎకరానికి రూ.25లక్షల నుంచి రూ.30లక్షల వరకు ఇస్తున్నారన్నారు. కానీ మానుకోట జిల్లాలో హైవే బాధిత రైతులకు ఎకరానికి రూ.10లక్షల నుంచి రూ.12లక్షలు మాత్రమే నష్టపరిహారం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు ఎకరాల భూమి ఉన్న రైతులు చాలా మంది నష్టపోయి వీధిన పడ్డారని వారి కుటుంబాలలో ఒకరి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

'సమ్మెతో బుద్ధి చెప్పాలి'

కురవి: కార్మిక వ్యతిరేక బీజేపీ ప్రభుత్వానికి సమ్మెతో బుద్ధి చెప్పాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గుగులోత్ సరోజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదని విమర్శించాడు. ఫిబ్రవరి 16దిన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం కన్వీనర్ మల్లయ్య, గోపయ్య, ఉపేంద్రాచారి పాల్గొన్నారు.

గిరిజనులకు పదోన్నతులు కల్పించాలి


ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న సంఘం నాయకులు

మహబూబాబాద్ రూరల్/గార్ల: ఏజెన్సీ ప్రాంతంలో జీఓ నంబరు 3 ద్వారా స్థానిక గిరిజనులకే నియామకాలు, పదోన్నతులు కల్పించాలని కోరుతూ తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ, లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర శాఖ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలని, జీఓ నంబరు 317 ద్వారా అన్యాయం జరిగిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ట్రైబల్ వెల్ఫేర్ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వీరునాయక్, గౌరవ అధ్యక్షుడు మాలోత్ శివనాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగావత్ భాస్కర్, కోశాధికారి భోజ్యానాయక్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నెహ్రూసెంటర్: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సోమవారం ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 10 ఏళ్లు అయిన కార్మికుల సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజావ్యతిరేక, మతతత్వ బీజేపీ ప్రభుత్వ విధానాలపై జరిగే సమ్మెలో అన్నివర్గాల కార్మికులు, రైతులు, ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సమ్మెట రాజమౌళి, విక్రమ్, చారు ఆజాద్, నక్క వెంకన్న, మధు, నరేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కుంట ఉపేందర్

కౌన్సిల్‌ను అడ్డుకోవడం సరికాదు


మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న మధు

మహబూబాబాద్ అర్బన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పీడీఎస్‌యూ జిల్లా కౌన్సిల్ సమావేశానికి అనుమతి లేదని, పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి మధు ఆరోపించాడు. జిల్లా కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. ప్రశ్నించే తత్వాన్ని అణచివేయాలని అనుకోవడం తగిన చర్య కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాశవిక పాలనను కొనసాగించేలా ఉందని, ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేస్తున్న ప్రజాసంఘాలకు అనుమతి నిరాకరించడం, సభలను అడ్డుకోవడం పోలీసులకు తగదన్నారు. సమావేశంలో నాయకులు విజయ్, మహేష్, టౌన్ నాయకులు దిలీప్, సుష్మన్, వినయ్, నితిన్, ఉపేందర్ పాల్గొన్నారు.

కేసముద్రం: భద్రాచలం పట్టణ కేంద్రంలో పీడీఎస్‌యూ జిల్లా నిర్మాణ జనరల్ కౌన్సిల్‌ను అడ్డుకోవడం సరికాదని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్ అన్నారు.

మహిళ అదృశ్యం.. కేసు నమోదు

డోర్నకల్: మండలంలోని చాప్లాతండాకు చెందిన మహిళ వారంరోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లి కనిపించకుండా పోయింది. డోర్నకల్ ఎస్సై ఝాన్సీ సోమవారం తెలిపిన వివరాల ప్రకారం.. చాప్లాతండాకు చెందిన ఇస్లావత్ రమేష్, అరుణకు 12ఏళ్ల క్రితం వివాహం జరగగా వీరికి 11 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. ఈనెల 22న స్వల్ప అనారోగ్యానికి గురైన అరుణ చికిత్స కోసం డోర్నకల్ వెళ్తున్నాని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. భార్య ఆచూకీ కోసం బంధువుల ఇళ్లలో వెతికిన కనిపించకపోవడంతో సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని తెలిపారు. తన భార్య డోర్నకల్ యాదవనగర్‌కు చెందిన ఓ యువకుడితో చనువుగా ఉండేదని రమేష్ తన ఫిర్యాదులో అనుమానం వ్యక్తం చేశాడని ఎస్సై పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

గార్ల: ఖమ్మంలో ఫిబ్రవరి 11, 12 తేదీలలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని టీపీటీఎఫ్ మండల నాయకుడు బాలాజీనాయక్ పిలుపునిచ్చారు. ఈమేరకు స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం కోటేశ్వరి, వెంకట్‌రెడ్డి, లక్ష్మిదేవి, అనురాధ పాల్గొన్నారు.

నాయకుడి మృతి

గార్ల: గార్ల మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పఠాన్ అజ్బల్‌ఖాన్(75) సోమవారం మృతిచెందాడు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించాడు. కార్యక్రమంలో నాయకులు సైదయ్య, ప్రసాద్, వెంకయ్య, బయ్య సురేష్ పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

దంతాలపల్లి: రేపు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించే ఓపెన్ ఫోరంను విజయవంతం చేయాలని స్థానిక ఎంపీడీఓ విజయలక్ష్మి కోరారు. మండలంలో జరిగిన మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ, ప్రజల అభిప్రాయాలపై సమావేశం నిర్వహిస్తామన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కల్పించాలి

డోర్నకల్: ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, జాగ్రత్తలపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని పీహెచ్‌సీ సీహెచ్ఓ వీరబాబు కోరాడు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం ఎయిడ్స్‌పై ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందికి నిర్వహించిన అవగాహన సదస్సులో సీహెచ్ఓ మాట్లాడుతూ.. వ్యాధి బారిన పడి వారి వివరాలు గోప్యంగా ఉంచుతూ వారికి ఎప్పటికప్పుడు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ అహ్మద్, హెచ్ఐవీ లింక్ అడ్వైజర్లు సంధ్య పాల్గొన్నారు.

ప్లేట్ల పంపిణీ

కేసముద్రం: మండలంలోని అన్నారం, ధర్మారం తండాజీపీ, తాళ్లపూసపల్లి గ్రామంలో గల అంగన్‌వాడీ సెంటర్‌లలో లయన్స్‌క్లబ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజనం ప్లేట్‌లను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మాధవపెద్ది వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రీధర్, అబ్దుల్‌సత్తార్, వెంకటేశ్వర్లు, సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

బీజేపీ సీరోలు అధ్యక్షుడిగా సుమన్



కురవి: సీరోలు మండల బీజేపీ అధ్యక్షుడిగా తాళ్లసంకీస శివారు బీల్యా తండాకు చెందిన వాంకుడోత్ సుమన్‌ను సోమవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచందర్‌రావు నియమించాడు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను అందజేశాడు.

సమస్యల పరిష్కారానికి కృషి

గూడూరు: తెలంగాణ జూనియర్ ఫారెస్టు అధికారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలంగాణ జూనియర్ ఫారెస్టు ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సాంబు అన్నారు. మండల కేంద్రంలోని ఫారెస్టు కార్యాలయంలో సోమవారం కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా సాంబు, ఉపాధ్యక్షుడు విష్ణు, ప్రధాన కార్యదర్శి విక్రమ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రమేష్, జాయింట్ సెక్రటరీగా కవిత, ట్రెజరీగా సత్యం ఎన్నికయ్యారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్: తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయ్ సర్వీస్ అసోసియేషన్ క్యాలెండరును ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించాడు. క్యాక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆరిఫ్, తెలంగాణ స్టేట్ మైనారిటీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్ ఆలీ, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అఫ్జల్ ఉద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జహీర్ అహ్మద్, అసోసియేటివ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అహ్మద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో సోమవారం తెలంగాణ యాదవ సంఘం క్యాలెండర్‌ను ఎస్సై రాణాప్రతాప్, ప్రవళిక చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు, మండల అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి జక్కుల మురళి పాల్గొన్నారు.

చెకుముకి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కురవి: చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో సీరోలు మండలంలోని కొత్తూరు(సీ) గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. వీరిని సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు. నాయిని శ్రీకాంత్, కొండలే ఉషాశ్విని, కొండలే ఉషాచరణ్‌లు ప్రథమ స్థానంలో నిలిచారు. కార్యక్రమంలో హెచ్ఎం ఇస్లావత్ లచ్చిరాంనాయక్, ఉపాధ్యాయులు శీలం సుగుణాకర్, గుగులోత్ భద్రు, రవికుమార్, వెంకటాచలం, శ్రీనివాస్, షేక్ దస్తగిరి, అభినందించారు.

ఇల్లు ఇప్పిస్తానని మోసం

చిన్నగూడూరు: డబుల్ బెడ్రూం ఇళ్లు ఇప్పిస్తానని బీఆర్ఎస్ మండల నాయకుడు కరె ధారాసింగ్ తనను మోసం చేశాడని అతనిపై చర్య తీసుకోవాలని బాధిత మహిళ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధిత మహిళ కొడిదెల సత్తెమ్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత ప్రభుత్వం మండల కేంద్రానికి 100 డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేసింది. ఇల్లు లేని తనకు ఇళ్లు ఇప్పించాలని బీఆర్ఎస్ నాయకుడు ధారాసింగ్‌ను కోరగా, డబ్బులు చెల్లించాలన్నాడు. రూ.లక్ష 70వేలు అప్పు తెచ్చి ఇచ్చింది. 9నెలలు గడువు పెట్టాడని, గడువు ముగిసి 8నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఇల్లు ఇవ్వలేదని బాధితురాలు తెలిపింది. ఇదే విషయమై తహసీల్దార్‌కు విన్నవించగా డబుల్ బెడ్రూం ఇళ్ల ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేయలేదని తెలిపాడన్నారు. దీంతో మోసం చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని అధికారులను వేడుకుంది.

సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం



కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో సర్పంచ్ దార్ల రామ్మూర్తి, వార్డు సభ్యుల పదవీ కాలం ముగుస్తున్న సందర్భంగా గ్రామపంచాయితీ అధికారులు, సిబ్బంది సోమవారం వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు పుల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రైలునుంచి జారిపడి ఒకరికి తీవ్రగాయాలు



మహబూబాబాద్ రూరల్: రైలు నుంచి జారిపడి ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన మహబూబాబాద్ రైల్వేస్టేషన్ ఆవరణలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా మదిర మండలంలోని మాధవాపురం గ్రామానికి చెందిన మరసకోట్ల కొండ తాపిమేస్త్రీ పని చేస్తుంటాడు. అతడు హైదరాబాదు నుంచి విజయవాడ వైపునకు వెళ్తున్న రైలులో ప్రయాణిస్తున్నాడు. ఈక్రమంలో రైలు మహబూబాబాద్ రైల్వే స్టేషన్ మీదుగా డౌన్ మెయిన్ లైన్‌లో వెళ్తుండగా కొండ అందులో నుంచి ప్రమాదవశాత్తు జారికింద పడ్డాడు. ఈ ప్రమాదంలో కొండ కాళ్లు, చేతులకు తీవ్రగాయాలయ్యాయి. 108 పైలట్ జక్కుల వీరన్న, ఈఎంటీ హాలావత్ గాంధీ సంఘటన స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మహబూబాబాద్: 9010144453
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్ పాషా, (S.R) : 7997958185
వి. సతీష్ (S.R) (డోర్నకల్) : 9640394736
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646